# జ్యోతి

# కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ!

అందమైన ఇన్ని రోడ్లున్నాయి....

ఎత్తైన ఇన్ని బిల్డింగ్‌లున్నాయి...

ఆకాశంలో రోహిణి తిరుగుతోంది....

దేశం అభివృద్ధికాలేదంటారేం?

అలా అనేవాడికి దేశాభిమానం లేదు.

దేశభక్తి లేదు.

దేశమంటే ప్రేమ లేదు...

వాడు మూర్ఖుడు–

అభివృద్ధి నిరోధకుడు.

చూడు స్విబావ్!...నీ దేశం అభివృద్ధి ఈ బిల్డింగుల ఎత్తులో ఉందా?

ఆరడుగుల పొడుగు పెరిగిన మనిషి గొప్పవాడైనట్లు లెక్కటోయ్?

దేశమంటే మనుషులని ఎందుకన్నారో తెలుసా?...అలా అనకపోతే నీలాంటి దద్దమ్మలు, పెరిగిపోతున్న ఈ మేడలే దేశం అనుకుంటారు!

ఇంతకీ ఎవరోయ్ నువ్వు?తెగవాదిస్తూ, పిసిపిసి వేళాని అనిపించట్లేం?

చూడు స్విబావ్ వినిపిస్తున్నాకదా....దాలు నామీద పరిశోధన మాని నీ పక్కనెవరో నిల్చున్నారు, చూడు.

ఎవరది?....చెవిలో దూది...ఎముకల మీద అతికించిన చర్మంలా పీక్కుపోయిన మొహం....అతుకుల కమీజు.....వయసు మళ్లిన పంట్లాం...బిచ్చగాడయ్యుంటాడు

"మూడో నెంబర్ బస్సు రాలేదా బాబా?"

"రాలేదు...."

ఆబ్బో వీడికి బస్సు కావాలిట! బిచ్చగాడు కాదు.... అం.... ఎందుకౌడు. అడుక్కోడంలో ఇదో ఎత్తు. మూడో నంబర్ బస్ రాలేదా బాబా....నా బిడ్డ దవాఖాన్ల ఉందిబాబా...అర్జంటుగా పోవాలె బాబా....బస్సుల పోదామంటె పైసల్లేవు బాబా...ఎవరికి తెలియదీ "బాబా"ల సంగతి!

"ఇప్పుడు టైమెంతైతాంది?..."

"ఎంతో అవుతాందిలే..."

చెబితే ఏంటోయ్ స్విబావ్....ఎందుకా విసుగు, కోపం?....ఓ ఆడపిల్లే టైం అడిగిందనుకో, ఇలాగే విసుక్కుంటావా? తడబడకు. ....విసుక్కుంటావా చెప్పు"

విసుక్కోను...

ఈ మరి ముసలాడు అడిగితే ఎందుకా విసుగు? ముసలాడు కనక...ముసలి బట్టలేసుకున్నాడు కనక....అవునా?

"అర్ధగంటయింది జేటా....ఒక్క బస్సు రాదు...."

# మురికి

సదానంద్ శారద




ఇందాక బాబా!...ఇప్పుడు బేటా!....ఎంత ముద్దుగా పిలుసున్నాడు – నీకేంటి కావాలో డైరెక్ట్‌గా అడగరాదూ...ఈ తేనెలొలుకు గుమ్మరిస్తావ్....

“కోఠీ దావఖానకు పోవాలె బేటా....”

అదీ కథ....నేను ముందే అన్లేదు...ఇది అడుక్కునే కేసే అని. మనిషిని చూడగానే ఇట్టే చెప్పేయగల్ను – వాడే కేటగిరో...

## రచయిత వివరాలు



సదానంద్ శారద

పేరులోని అర్ధభాగం అర్ధభాగం పేరు.

మొదటి సారిగా ఊపిరి పీల్చింది దేశానికి "రాజకీయ" స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు సంవత్సరాలకు వరంగల్‌లో. ప్రస్తుతం ఉంటున్నది బ్రతుకు పోరాటంలో హైదరాబాద్‌లో. 'జ్యోతి' మొదటిసారిగా బహుమతినిచ్చి ప్రోత్సహించిన కథ 'పలుపు'. 'మురికి' రెండవ కథ.

ఈ వ్యవస్థలోని లోపాలను విప్పి చెప్పగలిగి, బ్రతుకు బాటకు వెలుగు చూపే బావుటాలలో నిలిచిననాడే అసలైన పరిచయం.

ఎలాంటి కేటుగాడో... ఇప్పుడు పీడి బిడ్డ..... కాకపోతే కొడుకు కోఠీ దవాఖానలో ఉంటారు. వీడి జేబులో డబ్బులుంటవు....

"నెలరోజుల్నించి...."

నాకు తెలుసులేరా...తిండి లేదంటావు. అంతేనా?

"నెలరోజుల్నుంచి ఒకటే చెవుపోటు బేటా. కూసుండనీయది... నిలబడనీయది..."

నాయకులు పార్టీలు మార్చినట్టు వీడు అడుక్కునే పద్ధతి మార్చేశాడు. "నెలరోజుల్నుంచి తిండిలేదు..." కాదట....చెవిపోటు లేస్తున్నదట. నాకెందుకు చెప్పడం?.. అడుక్కోడానికి కాకపోతే!....

"కుంకుమ....నూనె కలిపి పోయమంటే పోసిన...కాని ఏడ తక్కువైతది...."

ఇదో పోజు. వీడింట్లో నిన్నటిదాకా కుంకుమ, నూనె సమృద్ధిగా వున్నట్లు.... యివ్వాళే కరువయినట్లు — దవాఖానకు పోవాలె.... జేబుల డబ్బుల్లేవు—అనడానికి నాంది.

"ఏదో పనిచేసుకుంటే ఎల్తాది...నొప్పి తోటి ఇంట్ల పంత్తె ఎక్వలు పెడ్తారు బేటా!... కొడుకులున్నారు చేసిపెడ్తరు అన్నట్లులేదు.... నలుగరూ బిడ్డలే..."

"అట్లానా...."

చూశావోయ్ సుబ్రావ్—కొడుకులుంటే తనను కూర్చోబెట్టి సాదేవాండ్లు అనుకుంటున్నాడు అమాయకుడు. "ఉదాహరణకు నువ్వున్నావ్....కోప్పడకు...మీనాన్నను కూర్చోబెట్టి సాదుతున్నావా? నువ్వు టింగురంగా అంటూ పట్నంలో... ఏ కొడుకు వచ్చి చూస్తాడోనని ఆశతో మీ నాన్న పల్లెలో....

ఏంటోయ్ నీ దూకుడు? నేనే ఎందుకు చూడాలి మా నాన్నను. నా కంటే పెద్దాడు మా అన్నయ్య లేడూ? అది వాడి డ్యూటీ. కాకపోతే, ఎంత ఖర్చు పెడుతున్నాడో లెఖ్ఖ

చెప్పమను, ప్రతి నెలా నా వాటా ఎంతో యిచ్చేస్తా-తబ్బుంటే చాలటోయ్ బతుక్కి...?

"నలుగురూ బిడ్డలే... పెద్దది మొన్ననే పదోటి కామ్మ్యాప్ అయింది. దానికేదన్న గింత పని దొరుకుతె,...దాని చెల్లెండ్లను అదే చూసుకుంటది బేటా... గదే నా ఆశ...."

వీడి మొహానికో పదో తరగతి పాసైన కూతురా! అయితే అయుండొచ్చు, నఖల్ కొట్టి పాసైందేమో....ఇంతకీఎందుకి సోదంతా? వెధవ మొహమూ వీడూ. బ్రోకర్‌లాగున్నాడు. కూతురన్నది—చదువుకున్నది—అని మాయ మాటలు చెప్పి... మా ఇల్లు యిక్కడికి దగ్గరే,...అని తీసుకుపోయి... ఓ ఆడదాన్ని చూపించి,...అయిదు రూపాయలుఅడిగించి... అమ్మో, నా దగ్గరా యీ నాటకం!.... ఆ పప్పులేం వుడకవు...

ఏం పోవా?.... ఉహుం.... పిల్ల బాగుంది కావచ్చు,ఊం... బాగుందేమో...నిజంగానా... చాలా చీప్... ఆఫ్టరాల్ అయిదు రూపాయలు...

అసలు వీడు బ్రోకరేనా?

కాకపోతేపోనీ... వీడికో కూతురు... పది పాసైంది వుండటేదా—నీ కూతురు పది పాసైందా....టైపు నేర్పి చరాదూ... పరవా లేదు. నేను సహాయం చేస్తా... ఇంకా చదివిస్తా....ఉద్యోగం యిప్పిస్తా... ఏదీ మీ అమ్మాయిని చూపించు—అమ్మాయి బాగానే వుంది—అందంగా వుంది....అప్పుడప్పుడు మీ ఇంటికి వచ్చిపోతుంటాలేమ్మా .. ఒకరోజు... ఈ చీరకట్టుకో... ఈ పూలు పెట్టుకో... స్టాప్....స్టాప్.... సుబ్రావ్ స్టాప్....నీ బుద్ధిని పురుగుతి టోంది-నీకు భార్య వుందన్న విషయం మరిచిపోతున్నావ్!...

ఉంసె. ఉంటేనేం? ఇంకెవర్నీ ప్రేమించ కూడదా? దేశమును ప్రేమించమన్నారు తెలుసా?

ప్రేమించు. ఎవరొద్దన్నారు. దేశాన్నే కాదు ప్రపంచాన్నే ప్రేమించు. కాని కామించకు.

నేనేం కామించలేదు. ఈ ముసలాడికో కూతురుంటే ప్రేమిస్తాను అంటున్నాను.

ఎందుకు సుబ్రావ్ ఈ దొంగ మాటలు...

ఏ ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ ముసలాడి కూతురు టైప్ నేర్చుకోవానికి, ఉద్యోగం సంపాదించడానికి నీకు చేతనైన సహాయం చేస్తావా?

అప్పుడే నీవు ప్రేమించినట్లు....!

అంటే ఏమిటి నీ ఉద్దేశం? నాకు సెక్స్ వాంఛ వుండకూడదా? నేను ఒక్తి రాయినై పోనా?

రాయికిమాత్రం సెక్స్‌వాంఛ ఉండకూడదని నీకెందుకు నాయనా పట్టుదల? ఉండనీ-నీకూడా ఉండనీ కాని......మున్సిపాలిటీ డ్రైనేజి నీళ్లలా రోడ్లమీద విచ్చలవిడిగా దొర్లించమాక!...వివాహం, భార్య అనే పదాలకు అర్థం నీ భార్య ఒక్కర్తి తెలుసుకుంటే చాలు అనుకోకు....

నువ్వు చేయాల్సినపనులు చాలాఉన్నాయి-వాటికోసం నీ సమయాన్ని, శక్తినీ వినియోగించు.

ఇంకాక అందమైన రోడ్లు అన్నావే....

నీ తోటి పౌరులు బిచ్చమెత్తుకుంటున్న రోడ్లు నీకు అందంగా కనబడుతున్నాయా?

పనికోసం కూర్చునేవాళ్ళ కళ్ళలోని భయం చూశావా?

నీ ఇంటిముందు పెంటకుప్ప పేరుకుపోతున్నది. నీ ఇంటినిండా దోమలు వీరవిహారం చేస్తున్నాయి....నీ కొడుకు వాల్‌పోస్టర్ల ముందు దిగాలుపడి కూర్చుంటున్నాడు. నీ జీతం నీ కుటుంబాన్ని ఈడవడానికి సరిపోదు. ధరలు మండిపోతున్నాయి........బతుకులు ఎండిపోతున్నాయి! ఆహారంలోక ల్తీ... పాలలో కల్తీ....నీళ్ళలో కల్తీ... (నీళ్ళలో డ్రైనేజి నీళ్ళు కలుస్తున్నాయి....)

రేపు నీకొడుక్కు ఉద్యోగాన్నిచ్చి, మంచి బతుకునిచ్చే సమాజాన్ని సృష్టించి కన్నుమూయి...

నువ్వు నోర్మూయి.

వసపిట్టలా ఒకటే వాగుడు....

"ఎంతమంది పిల్లలు బేటా?...."

ఎంతమందైతే వీడికెందుకు?

తజనుమంది. చాలా? ఒక్క కొడుకు.... ఒక్క కూతురు...అసలు లేరు–నా ఇష్టం. చెప్పను చెప్పన్నా–

డైరెక్ట్‌గా ఓ పది పైసలు యివ్వమని అడక్క.... ఈ కుశల ప్రశ్నలు.... కూపీలు....కుక్క వినయం....

నువ్వెప్పుడన్నా అడుగు—

జవాబు సిద్ధంగా వుంచాను.

చిల్లర పైసల్లేవు....పోపో ఈ అడుక్కునే వెధవన్న మాట్ ఎసి పారేస్తేగాని దేశం బాగు పడదు.

"కొలువుకా బేటా...."

లే, వల్లకాటికి—వస్తావా?

"ఇల్లు ఇక్కడేన్నా?"

ఏం యిక్కడ అడుక్కునేది చాలక ఇంటి క్కూడా వస్తావా? ఏబ్రాసి మొహమూ వీడూ.. రాస్కెల్!

చెప్పను.

ఎప్పుడైనా వెంటబడి ఇల్లు చూస్తాడేమో. తనిలా ఇంటి చుట్టూ తిరగదు కదా.... రేడియో...కొత్తది....మొన్ననే అత్తగారు పెట్టింది...ఫ్యాను...కొత్తది .... అత్తగారు పెట్టింది....భార్య .... కొతది .... అత్తగారు పెట్టిదే...ఏంటేంటి భార్యా!.... కాదుకాదు బాసన్‌లు....వెండివి...స్టీల్‌వి ... అత్తగారు పెట్టినవి...బొడ్డుగిన్నె బంగారుది.... అత్త గారు పెట్టింది...కొత చెప్పులు....డిటో.... డిటో....ఇంటి కొస్తే వెధవని తన్ని తరి మేయనూ..

నేను లేనప్పుడొస్తాడేమో.... "అయ్యగారు పంపించారండి...." అని దబ్బున అడుక్కు పోడుకదా...సామానులు ఎతుకుపోడుకదా....

ఎందుకైనా మంచిది — వినయతో చెప్పాలి. నేను లేనప్పుడు ఎవరైనా వస్తే తలుపు తెరవకు—దొంగ వెధవలు మూర్ఛ మందులు చల్లి ఇల్లు దోచుకపోతారు మాయ మందులు ప్రయోగిస్తారు.

వీడు దొంగకాదు. అడుక్కునే వాడేమో–! అవేదో సూటిగా అడుక్కోక యిన్ని మాట లెందుకు? తీపితీపి మాటలు మాట్లాడి పర్సు లాగాలనా...ఒక్కపైసా యివ్వను.

అదిగో జేబులోంచి ఏదో తీస్తున్నాడు.... తెల్లగా వుంది....కాగితం!....దాని కే మందో, మాకో పూసి....అవన్నీ నా దగ్గరసాగవు. అసలు నేను ముట్టుకోనే ముట్టుకోను.

"కోఠిల సర్కార్ దావఖాన వుంది సూడు బేటా....పోయిన వారంల పరీచ్చ చేసి ఇండ్ల రాసిండ్లు—వళ్ళరమ్మన్నరు యియ్యాల...."

ఉంచనీ, జేబులో పెట్టుకో...ఎక్కడన్నా పోతది—"

"నీకు చూపిస్తనని తీసిన బేటా...."

నాకు చూపించడమెందుకు? వీడు దవాఖా నకు పోతున్నానని నాకు బుజావులు చూపిం చడమెందుకు?

ఆ మాట చూడు...నూతి అడుగు నుంచి వచ్చినట్టు....నాకు తిండిలేదో అని నటన... దొంగ రాస్కెల్...

అప్పట్నుంచి చూస్తున్నాను. నా వుంగరం మీదే వీడి కన్నంతా—కొత్తది. మొన్ననే పండక్కి అత్తగారు పెట్టింది.

పెట్టిందా, వసూలు చేసి దా?....నిన్న నోర్మూసుకొమ్మన్నానా?

"ఏం కాలమైపాయె బేటా...ధరలు మండి పోతానయి...."

"ఊఁ...."

"నా చిన్నతనంల రూపాయి పెడ్తే రొండు కుంచాల బియ్యం—మా అయ్యకు నాలుగు రూపాల జీతం..."

"ఊఁ...."

"జీతాలు పెంచమని కొట్లాడుతరు గాని.... ఫాయిదేమున్నది?... ధరలు తక్కువజేయిండ్లని కొట్లాడాలెగాని"

"ఊఁ..."

మాట్లాడు.... నువ్వెందుకు మాట్లాడు తున్నావో...నాకు తెలుసు...మాట్లాడు-

"అరేయ్ ముసలోడా....గంటి కొడాంటే ఇనపత్త లేదురా....జరుగు." రిక్షాలో కూర్చున్నవాడి కసురు–

"ఇనబడ్తె పక్కకు జరగినా బేటా....జెర

గంత కోపమెందుకు!"

ఎందుకా..నువ్వేంటో ఆ రిక్షాలో కూర్చున్న వాడికి బాగా తెలుసు. రోజూ చూస్తున్నట్టున్నాడు.

"ఆ వచ్చే బస్సు మూడో నింబరేనా బేటా?"

ఆఁ....ఆఁ....జరగండి...జరగండి..హాటో హాటో....హమ్మయ్య...ఎక్కేశాను - బట్టలు నలిగిపోవద్దు అనుకుంటే .. ఫరవాలేదులే సీటు దొరికింది సీటు....అరె వీడు నా పక్కనే ఉన్నాడేం .. దరిద్రపు వెధవ-ఇక్కడా దాపురించాడు-వీణ్ని చూస్తేనే డోకు-అసహ్యం.

ఇంత సేపు నాతో మాట్లాడింది....ఇప్పుడు నా పక్కన చేరింది....టికెట్ నాచేత తీయిద్దామనే కదా....

నేనా వీడికి తీసేది!

డబ్బుల్లేకపోతే నడిచి పోవాలి....

బస్సెక్కుతాడా!

పైగా నా పక్కన కూర్చుంటాడా!

చూడు సుబ్రావ్....అతడు నీకోసం సీటు ఆపాడన్న కృతజ్ఞతైనా లేదేమోయ్ నీకు?

అదే....నాకు సీటెందుకు ఆపాడంటావ్? వాడి టికెట్ నేను తీసుకోవాలనేకదా....కాకపోతే వాడి టికెట్‌కు తక్కువపడిన డబ్బులు ఇవ్వాలనే కదా....

"మంచిగ కూసో బేటా...."

కిటికీపక్కకు జరిగి కూర్చుంటాడు.

నీ బేటా ...నీ నక్క వినయం....నువ్వు పక్కకు జరిగి కూర్చోడం....అన్నీ నాకు తెలుసు....

ఒక్క పైసా ఇవ్వను.

ఇవ్వొద్దు.

షూట్ చేసి పారేయాలి ఇలాంటి వెధవల్ని.

వెధవ న్యూసెన్స్....

టికెట్...

టికెట్...

"ఏయ్ తాతా ఎటు?"

జేబులు చూడు ఎలా తడుముకుంటున్నాడో...

పైసలున్నట్టే!....

ఓ గద్ద తీశాడు-

అందులో పైసలుండవు.

ఇంత సేపు వీడి మాటలు విన్న ఖర్మానికి. వీణ్ని భరించిన ఖర్మానికి..."ఒక్క చారనా ఉన్నదా బేటా...." అని అడుగుతాడు.

కోట్లు దాచుకున్నట్టే!...

ఆ గద్దకు...ముడిమీద ముడి....

వాడివైపు చూడొద్దు-

చూస్తే డబ్బులడుగుతాడు-

...

ఒక సెకండ్

రెండు సెకండ్లు...

ఇంకా అడగడేం!....

డబ్బులు తీసి కండక్టర్ చేతిలో పెట్టాడు.

అవి తక్కువ కావు

నావైపు "బేటా...." అని నవ్వుతూ చూస్తాడు చూడు....వాడి నవ్వు చూస్తేనే రోత.

కండక్టర్ చూసుకొని....బ్యాగ్‌లో వేసుకున్నాడు!

టికెట్....కూడా ఇచ్చేశాడే!

... ...

మొహం అలా పాలిపోయిందేం సుబ్రావ్?

"ఎక్కడికి పోవాలి సార్?"

"ఊఁ...."

"టికెట్..."

"కోఠీ .."

ఇదిగో

"పది.... ఇరవై.... నలభై అయిదు .... ఇంకో పది పైసలు సార్...."

"ఇంకో పది పైసలా!"

పై జేబు....పక్కజేబులు ... పైజేబు .... పక్కజేబులు.

ఊహుఁ...

ఇంకో రౌండ్-

పై జేబు....పక్కజేబులు...

"ఇంకో పది పైసలా!....ఛార్జిలు పెరిగినయా?"

"జర్దిన తీయిండ్లి సాబ్.... పెరిగినయని పేపర్ల పడిందిగదా..."

పైజేబు...

పక్కజేబు లెంద కులే-

"చిల్లర లేదు-"

"ఎంతుంది సార్?"

"ఫిఫ్టీ రూపీస్..."

"అంత చిల్లరా!....ఇదే వస్తు ట్రిప్. వస్తే ఇస్తా కదివ్వండి..."

"రాకపోతే..."

"టికెట్ మీద రాసిస్తగదా డిపోకొచ్చి తీసుకోండి...."

మా ఇంటినుంచి డిపోకు... నాలుగురూపాయలు ఖర్చుపెట్టుకొని రానా! ఇంత ఖచ్చితమైతే ఎలాగోయ్? పదిపైసలే కదా తక్కువైంది. మరోసారి కలిసినప్పుడిస్తాలే-"

"అదేం కుదరదు. చిల్లరివ్వండి. లేకపోతే దిగిపోండి. మీ ఒక్కరి దగ్గర్నే ఇంతసేపు నిలబడ్తే ఎట్లా?"

టంగ్....

రోకో ఛాయ్-

అరె పోనీయనయ్యా! కండక్టరూ ఇప్పటికే ఆలస్యమైంది...." అరుపులు... కేకలు—"

"దిగండి సార్...."

పైమెంత? అమ్మో పదా! ఇంకో బస్ దొరకదు ఆటోలో పోతే? ఆరురూపాయలు! పదిపైసల కోసం ఆరురూపాయలు వేస్తా!

ముసలాడు జేబులోంచి గద్ద తీసి.... "నాకు అటెంక ఇద్దువులే బేటా...ఈ పది పైసలు కలిపి ఇయ్యి..."

ఊఁ!... కండక్టర్ తీసుకొని...టికెట్ ఇచ్చి..."రైట్...రైట్...,రైట్ బాయ్!..,చలో-

ఏం,అలాతలవాల్చేశావ్!..ముసలాడిమొహం చూడాలంటే సిగ్గుగా ఉందా సుబ్రావ్! ✱


## సాహితీ ప్రియులకు శుభవార్త!

| | |
|---|---|
| రాయప్రోలు వారి సాహిత్య సౌందర్య దర్శనం - సంపాదకులు డా॥ రావూరు. | - 8.00 |
| కృష్ణశాస్త్రి జ్ఞాపకాలు | - 2.00 |
| బాపురెడ్డి సాహితీ సమాలోచనం. రచన - శ్రీరామ కార్తికేయ శర్మ | - 8.00 |
| సుషుప్తి నుంచి మేలుకో. శారదా అశోకవర్ధన్ రచన | - 6.00 |
| భావరాగిణి | - 6.00 |
| మన పట్టాభి - రచన డా॥ రావూరు | - 10.00 |
| ఉప్పెన - తుఫానుపై ప్రఖ్యాత కవుల కవితా సంకలనం | - 5.00 |
| కృష్ణమూర్తి మధుర గీతాలు | - 2.00 |

అన్నీ ఒకేసారి తెప్పించుకొన్న వారికి మొత్తం రూ. 40-00. పోస్టేజి ఉచితం.

వంశీ ఆర్ట్ థియేటర్స్ (ఫోను: 61001/63213)

న్యూనల్లకుంట, హైదరాబాదు-500044